


## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 26 ఆగస్టు 2025 పేజీలు : 10




## గంజాయిపై ఉక్కు పాదం

ప్రభుత్వ పథకాలు, లబ్ధి లభించకుండా సిఫార్సు

సిసిఎస్ బృందం

సమాచారంతో గంజాయి లభ్యం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## లో లెవెల్ బ్రిడ్జీలు ఇక నుంచి

# హై లెవెల్ బ్రిడ్జిలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 25,( ప్రజా జ్యోతి)

జిల్లాలో లెవెల్ బ్రిడ్జిలను శా శ్వతంగా హై లెవెల్ బ్రిడ్జిలుగా మార్చేందుకు కార్యాచరణ ను రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాల కు అదిలాబాద్ పట్టణంలోని అర్బన్ లో జలమయమైన లో లెవల్ బ్రిడ్జిలు హై లెవెల్ బ్రిడ్జీ లుగా రూపొందించడానికి ఇరి గేషన్, ఆర్ అండ్ బి, మున్సిప ల్ కమిషనర్ , వ్యవసాయ శా ఖ అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో సమీక్ష నిర్వ హించి ఆయా శాఖలకు సంబం ధించిన పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ను ...మిగతా 2లో



## మట్టి గణపతులనే

# పూజిద్దాం

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 25, (ప్రజా జ్యోతి)

వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జో గినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగం గా విత్తన గణపతిని సోమ వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధ వ్ కి అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ విత్తన గణపతు లను పూజిద్దాం పర్యావరణా న్ని కాపాడుదాం అని, విత్తన గ ణపతులను పూజలు చేసిన అనంతరం ఇంటి ఆవరణలో నిమజ్జనం చెయ్యాలని, ఇలా చేస్తే విత్తన గణపతి నుండి ఒక మొక్క మొలుస్తుందని, ప్రతి ఒ క్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తన గణపతులను ప్రతిష్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ యువకులు గాడ్గే దీపక్, ధీరజ్ ఉన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక

# శ్రద్ధ వహించాలి

.... దరఖాస్తులు తగ్గితేనే అభివృద్ధి అయినట్లు

....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వార్త 2లో



## దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ప్రజా జ్యోతి

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించే దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.



# నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

**నవరాత్రి ఉత్సవాలు శాస్త్రోక్తకంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి**

**పోలీసులు మరియు నిర్వాహకులు పరస్పర సహకారంతో పని చేయాలని**

**ప్రతీ ఒక్కరు సహకరించి ఉత్సవాలను ఆనందభరితంగా శాంతి భద్రతలతో నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 25 ,( ప్రజాజ్యోతి ).**




రేపటి నుండి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతి,సహోదర వాతావరణంలో నిర్వహించబడేలా ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నిర్మల్ పట్టణ హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు వారికున్న అభ్యర్ధనలను,సమస్యలను శోభాయాత్ర రోజు తీసుకోవలసిన ఏర్పాట్ల గురించి ఎస్పీకి విన్నవించారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం నుంచి మొదలుకొని, వినాయక విగ్రహాల నిమజ్జనం వరకు చాలా క్రమబద్ధంగా, శాస్త్రోక్తకంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, పోలీసులు మరియు నిర్వాహకులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలియజేశారు.ప్రతీ ఒక్కరు సహకరించి ఉత్సవాలను ఆనందభరితంగా శాంతి భద్రతలతో నిర్వహించాలి అని సూచించారు. ప్రజల సహకారంతోనే పోలీసు విభాగం అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా చేపడుతుందని ఆమె తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి మత పరమైన విభేదాలు లేకుండా సహోదర వాతావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లో లెవెల్ బ్రిడ్జీలు ఇక నుంచి హై లెవెల్ బ్రిడ్జి లు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా లోలెవల్ బ్రిడ్జిలు దుర్గానగర్, కోజా కాలని, శు భాస్ నగర్ , తదితర ప్రాంతాల బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జీలుగా రూపొందించడానికి శాశ్వత ప రిష్కార మార్గం పై చర్చించారు. ఆయా శాఖలు క్షేత్ర స్థాయిలో నిర్వహించిన సర్వే పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా స మీక్షించి ఇరిగేషన్ శాఖ ఆర్%డ% బి శాఖకు పలు సూచనలు స లహాలు చేశారు. బఫర్ జోన్ ప రిధిలోగా (9 మీటర్ల లోపు) ఉ న్న నివాసాలకు నోటీసులు జా రీ చేయాలని, నాలాల పై వాల్ లు, బాత్రూం నిర్మాణాలు చేసి న వారిని గుర్తించి, వారికి నోటీ సులు ఇవ్వడం, ఆర్ %డ%బి, ఎం సి



ఎచ్, ఇరిగేషన్, ఎమ్మార్వో అధికారులతో ప్రత్యేక బృందం గా ఏర్పడి చర్యలుచేపట్టాలని, నాలాల మీద అక్రమ నిర్మాణా లు, ఇరుకుగా మార్చిన ప్రదేశా లను పరిశీలించి నివేదిక అం దించాలని, పై అంశాల పై సమీ క్షించేందుకు సెప్టెంబర్ 10 న ప్ర త్యేక సమావేశం నిర్వ హించ డం జరుగుతుందని తెలిపా రు. ఈ సమావేశంలో ఆర్ ప్ర వంతి, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

**.... దరఖాస్తులు తగ్గితేనే అభివృద్ధి అయినట్లు**

**....జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 25( ప్రజా జ్యోతి):**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దరఖాస్తులు తగ్గినప్పుడే అభివృద్ధి జరిగినట్లు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం శేషుపల్లి గ్రామానికి చెందిన నక్క పవన్ కుమార్ తమ కుటుంబం గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొని తమను బెదిరిస్తున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన పుప్పాల మహేష్ తనకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాలలో బి. సి. క్యాటగిరి క్రింద ఎం.పి.సి. మొదటి సంవత్సరంలో సీట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామానికి చెందిన అర్కాం గంగారాం, అర్కాం పోశయ్య తాము గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొప్పుల సత్యనారాయణ తమ తాతల నుండి తమకు రావలసిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన ఎనగందుల మౌనిక ఇందిరమ్మ ఇండ్ల అర్హుల సర్వేలో తనను అర్హులుగా ఎంపిక చేశారని, కానీ అర్హుల జాబితాలో తన పేరు లేదని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణానికి చెందిన దొంగారి సాంబక్క తన భర్త చనిపోయినందున తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట పట్టణం గోదావరి రోడ్ కు చెందిన మామిడి రాజశేఖర్ తాను ఇంటర్ ఒకేషనల్, ఎం. ఎల్. టి. ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్యాల లింగయ్య, భీమయ్య, కంది సమ్మిరెడ్డి లు తమ దరఖాస్తులో వారి నివాసాలకు వెళ్లే దారిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్డుపై చెత్త వేసే వారికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# గంజాయి పై ఉక్కు పాదం

**గంజాయి రహిత జిల్లాగా ఆది లాబాద్ ను తీర్చిదిద్దడం జిల్లా పోలీసులు ప్రధాన లక్ష్యం**

**వ్యవసాయ భూమిలో 95 గం జాయి మొక్కలు స్వాధీనం**

**నార్నూర్ మండలం సుంగాపూ ర్ గ్రామంలో గంజాయి మొక్క లు**

**గంజాయి పండించిన నింది తునని పై నార్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్**

**లభించిన 12.4 కిలోల గంజా యి మొక్కల విలువ 9.5 లక్ష లు**

**ఒక మొక్క పదివేల చొప్పున బహిరంగ మార్కెట్లో విలువ**

**గంజాయి పండించిన వారిపై కఠిన చర్యలు**

**ప్రభుత్వ పథకాలు, లబ్ధి లభిం చకుండా సిఫార్సు**

**సిసిఎస్ బృందం సమాచారం తో గంజాయి లభ్యం**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 25, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసు అధికారికి వచ్చిన స మాచారం మేరకు సిసిఎస్ బృందం, నార్నర్ పోలీసులు సంయుక్తంగా నార్నూర్ మండ లంలోని సుంగాపూర్ గ్రామ శి వారులో గాంజాయి పండిస్తు న్నారనే విశ్వసనీయ సమాచా రం మేరకు పంటచేళ్లలో తనిఖీ చేయగా, నార్నూర్ మండలం సుంగాపూర్ గ్రామ నివాసి కొడ ప దేవురావు అనే వ్యక్తి వ్యవ సాయ భూమిలో చట్టవ్యతి రే కంగా పండిస్తున్న 95గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని నిందితునిపై నార్నూర్ పోలీస్ స్టేషన్ లో ఎన్ డిపిఎస్ కేసు న మోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ సంద ర్భంగా సోమవారం స్థానిక పో లీస్ ముఖ్య కార్యాలయం నుం డి ఒక ప్రకటన విడుదల చే స్తూ, వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా గంజాయి మొక్కలను పండిస్తున్న వ్యక్తి పై నార్నర్ పోలీస్ స్టేషన్ లో కే సు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆది లాబాద్ జిల్లాను గంజాయి ర హిత జిల్లాగా నిర్మించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు విధులను నిర్వ ర్తిస్తుందని, గంజాయిని జిల్లా లో రూపుమాపడానికి అనుక్ష ణం జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంటారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి జిల్లాలో లభ్యమవ్వకుండా ప టిష్టమైన చర్యలను చేపడుతు న్నట్లు తెలిపారు. గంజాయిపం డించడం, వ్యాపారం చేయ డం, సేవించడం,రవాణా చేయ డం చట్టరీత్యా నేరం, నిబంధన లు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకో బడతాయని హెచ్చరించారు. లభ్యమైన 95 గాంజాయి మొక్కల విలువ బ హిరంగ మార్కెట్లో ఒక మొక్క పదివేల చొప్పున మొత్తం 9.5 లక్షల విలువ చేస్తుందని తెలి పారు. వాటి బరువు 12.4 కి లోలు గా ఉంటుందని, సంఘ టన స్థలంలో వ్యవసాయ అధి కారి చే ధ్రువీకరించి పంచనామ నిర్వహించి కేసు దర్యాప్తును చేయడం జరిగిందని తెలిపా రు. గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నట్లు గంజాయి పై ప్రత్యేక




బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో గంజాయి లేకుం డా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్నర్ సీఐ పి ప్రభాకర్, సిసి ఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, నార్నూర్ ఎస్సై కే అఖిల్, సిసి ఎస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# కలెక్టరేట్‌లో టేబుల్ టెన్నిస్ కోర్టును ప్రారంభించిన కలెక్టర్

**ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో అవసరం**

**టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది**

**సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తేవాలి**

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 25 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అలాగే సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**జిల్లా ఎస్పీ డా .జి. జానకీ షర్మిల.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 26 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఖానాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి




ఖానాపూర్ ఆగష్టు 25 (ప్రజాజ్యోతి )

ప్రతి సోమవారం నిర్మల్ జిల్లాలో జరిగే కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ఆయా కార్యాలయాల్లో ప్రజావాణి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా సోమవారం ఖానాపూర్ తాసిల్దార్ సుజాత ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రత్నాకర్ రావు ఐసిడిఎస్ పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న కలెక్టర్ ప్రజావాణిలో ఈ ప్రాంత సమస్యలు వస్తే వెంటనే స్పందించడానికి వీలుగా మండల స్థాయి అధికారులతో అప్రమత్తంగా వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నామని తహసిల్దార్ సుజాత తెలిపారు

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

ఖానాపూర్ ఆగష్టు 25( ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టి యు డబ్ల్యు జె ఐజేయు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాల్లో తహసిల్దారులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజే ఐజేయు నాయకులు తహసిల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేసి తహసిల్దార్లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు సమస్యలను కూడా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా**

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 25, (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నెర వేర్చేందు కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆశించిన ఫలితాలను పథకం ద్వారా లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ఇళ్లు మంజూరు అవుతాయని సమ గ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రా జెక్టు అధికారి కుష్బూ గుప్తా అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమం లో ( 980) మంది లబ్ధిదారుల కు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఖానాపూర్ నియోజ కవర్గ శాసనసభ్యులు



వెడ్మ బొ జ్జు తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికా రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల కు సొంతింటి కల నెరవేరుతుం దని అన్నారు.మంజూరు కానీ లబ్ధిదారులు కరెంటు అకౌంట్ మరియు ఆధార్ నెంబర్ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో నమోదు చేసుకోవాలని తె లిపారు,ఈ పథకం ప్ర యోజ నాలు అందుతాయని ప్రాజెక్టు అధికారిని సబ్ కలెక్టర్ వివరిం చారు. పథకం అమలులో ఎ టువంటి అవినీతికి తావులే కుండా ప్రభుత్వం కఠిన చర్య లు తీసుకుంటోందని ప్రాజెక్ అ ధికారి అన్నారు 'ఎవరైనా డ బ్బులు అడిగితే నాకు ఫోన్ చే యండి' అని లబ్ధిదారులకు నే రుగా సూచించారు. ఇంటి ని ర్మాణానికి అవసరమైన ఇసుక ను ప్రభుత్వం ఉచితంగా అంద జేస్తుందని తెలిపారు. లబ్ధిదా రులు కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుం దని వివరించారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గి స్తుంది. తద్వారా పేదలపై ఆర్థి క భారం తగ్గుతుంది. ఇందిర మ్మ కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమ విజయవంతా నికి కలిసికట్టుగా కృషి చేశార న్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం ఇళ్లను నిర్మించడమే కాకుండా సామాజిక భద్రతను, ఆత్మగౌరవాన్ని పెంపొందించ డం లక్ష్యంగా పెట్టుకుంది. సొం త ఇల్లు ఉండటం పేద కుటుం బాలకు స్థిరత్వాన్ని అందిస్తుం ది. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ మండల అ భివృద్ధి అధికారి రాంప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు ఇం దిరమ్మ కమిటీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో ను సన్మానించిన జిల్లా మానవ హక్కుల కమిటీ

ఖానాపూర్ ఆగష్టు 25 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల పరిషత్ బాధ్యతలు స్వీకరించిన చిక్యాల రత్నాకర్ రావు జాతీయ మానవ హక్కుల కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎం ఎ వకీల్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు మండల అభివృద్ధికి అన్ని కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులో ఉంటూ నెరవేస్తారని నమ్మకాన్ని వకీల్ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# అర్జీదారుల నుండి వచ్చిన దర ఖాస్తులను త్వరగా పరిష్కరిం చాలి

## ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 25, (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీ దారుల నుండి వచ్చిన దర ఖాస్తులను త్వరగా పరిష్కరించా లని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికా రి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ప్రాజెక్టు అధికారి చాం బర్ లో ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా వివిధ సమస్య ల పై ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. నార్నూర్ మండ లం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజమణి తనకు ఇంటర్ కళా శాలలో అడ్మిషన్ ఇప్పించాల ని కోరుతూ అర్జీ సమర్పించా రు. సిరికొండ మండలం రాయి గూడ గ్రామానికి చెందిన సిడాం శ్రీకాంత్ తనకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో ఉపాధి కల్పించా లని కోరుతూ అర్జీ సమర్పిం చారు. బజార్ హత్నూర్ మం డలం కొత్తగూడ గ్రామానికి చెం దిన గెడం తేజస్విని తనకు ఏ దైనా సి ఆర్ టి ఉద్యోగం ఇ ప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బజార్ హత్నూర్ మండలం అనంతపూర్ గ్రామా నికి చెందిన ఆత్రం రూపభాయ్ తనకు భూమి పట్టా మంజూరు చేయాలని అర్జీ సమర్పించా రు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇంది రమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వ యం ఉపాధి పథకాల మంజూ రు, వ్యవసాయ, రెవెన్యూ శా ఖలకు సంబంధించిన సమస్య లు పరిష్కరించాలని దరఖాస్తు లు అందజేశారు. ఈ సందర్భం గా ప్రాజెక్టు అధికారి మాట్లాడు తూ ప్రజావాణిలో అందిన దర ఖాస్తులను సంబంధిత అధికా రుల సమన్వయంతో పరిష్క రించే దిశగా చర్యలు తీసుకుం టా మని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# పీ.ఓ.పీ విగ్రహాలు అశాస్త్రీయం - మట్టి విగ్రహాలే శాస్త్రీయం.చెన్నాడి వెంకట్ రెడ్డి.







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 25 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక చాణక్య హైస్కూలు లో విద్యార్థులు పీఓపీ గణపతి విగ్రహాలకు స్వస్తి పలికి అందమైన స్వయంగా మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములుగా నిలిచారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల డైరెక్టర్ చెన్నాడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి మన హిందూ పండగలలో మొట్టమొదటి పండుగ అనీ వినాయకుడు సర్వ విఘ్నాలను నివారించే ప్రథమ పూజ్యనీయుడని ,వినాయకుని పూజలో ముఖ్యంగా విద్యార్థులు పుస్తకాలు పెట్టి పూజిస్తే ఆ వినాయకుని అనుగ్రహంతో చక్కటి జ్ఞానం ,బుద్ధి ,విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు .అలాగే నిజమైన దైవత్వం ప్రకృతిలోనే ఉంటుంది కనుక ప్రకృతి సిద్ధమైన నల్లమట్టితో చేసిన వినాయక విగ్రహాలే పూజించటానికి అర్హమైనవని వెంకట్ రెడ్డి ఉద్ఘాటించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితికి పర్యావరణానికి చేటు కల్గించే పీఓపీ విగ్రహాలకు స్వస్తి పలికి మట్టి విగ్రహాలు చేయాలనే ఆలోచన రావటం సంతోషించదగిన విషయమని అన్నారు. దీని ద్వారా పిల్లలలో ఉండే సృజనాత్మకమైన కళ బయటకు వస్తుందని ఆయన అన్నారు.పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ బృందం సహకారంతో విద్యార్థులు నల్లమట్టిని సేకరించి అందమైన విగ్రహాలు తయారు చేశారని ఆయన అన్నారు.రసాయనాలతో గల విగ్రహాల వల్ల కలిగే దుష్పరిణామాలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ విగ్రహాల తయారీలో విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లు చెన్నాడి వెంకట్ రెడ్డి ,తిరుపతి ప్రమోద్ రావు ,ప్రదానోపాధ్యాయులు ఆసూరి హరీశ్ కుమార్ ,ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్, చెక్కులు పంపిణీ

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 25,( ప్రజా జ్యోతి)**

ఉట్నూర్ మండలంలోని గిరిజ న విద్యార్థి కి ల్యాప్ టాప్ పం పిణీ చేయడం జరిగిందని సమ గ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా తెలిపారు. శుక్రవా రం ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో ఉన్నత విద్య కోర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గి రిజన విద్యార్థి కి ప్రోత్సాహకం గా ల్యాప్ టాప్ అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికా రి మాట్లాడుతూ గిరిజన విద్యా ర్థులు ఉన్నత విద్యలో తమ ప్ర తిభ కనబరిచి ఆదర్శంగా నిల వాలని సూచించారు, ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామా నికి చెందిన మహేందర్ సింగ్ జె ఈ ఈ మెయిన్స్ చదవుల కొరకు వారి తల్లిదండ్రుల సమ క్షంలో పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్, పై చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చెక్కు ల రూపంలో( 8) మంది గిరిజ న విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థు లు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదల తో సాధించాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో సంబంధి త అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారాన్ని అందించాలని తహసిల్దార్ కి వినతి

**లక్ష్మణ చాంద, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**



ఇటీవల వర్షాభావం తుఫాను ప్రభావం వలన మండలంలో వ్యవసాయ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారాన్ని అందించాలని మండల బీజేపీ కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్ అన్నారు. సోమవారం రోజున వారు తహసిల్దార్ సరితకు తమ వినతి పత్రాన్ని అందించారు. అలాగే నష్టపోయిన రైతులకు పంట రుణమాఫీ చేసి అర్హులైన వారికి కొత్త పింఛన్లు, ఇందిరమ్మ గృహాలు,అలాగే వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి అర్జీలు పరిష్క రించాలి

## అదనపు కలెక్టర్ శ్యామలా దేవి

## ప్రజావాణి లో 139 దరఖాస్తు లు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 25, (ప్రజా జ్యోతి)**

ప్రజా వాణి లో వచ్చిన దరఖా స్తులను త్వరగా పరిష్కరించా లని అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి ఆదేశించారు. ప్రతీ సో మవారం నిర్వహించే ప్రజావా ణి సందర్భంగా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో అదనపు కలె క్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్ట ర్ సలోని వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించా రు. ఈ సందర్భంగా 139 ఫి ర్యాదులను స్వీకరించి సంబం ధిత అధికారులకు ఇస్తూ తక్ష ణమే పరిష్కరించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డివొ స్రవంతి, జిల్లా అధి కారులాల్గొ న్నారు.



# సోయా పంటకు గోదాములు సిద్ధం

**-బోథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి**



**బోథ్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న గోదాములు సోయా పంటలకు సిద్ధం చేస్తున్నట్లు సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ గతంలో కొనుగోలు చేసిన సోయా పంట మార్కెట్ యార్డ్ లోని గోదాములలో నిల్వ ఉన్నట్లు తెలిపారు. దీంతో నూతనంగా చేపట్టబోయే సోయా పంట కొనుగోళ్ల కారణంగా. పాత సోయా పంట నిల్వలను తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే రాబోవు సోయా పంట కు ఎటువంటి ఇబ్బంది లేకుండా గోదాములను కొనుగోళ్ల నాటికి అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి



**కడెం,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం కడెం, లింగాపూర్ జెడ్పీ పా ఠశాలలను రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భం గా పాఠశాలలలోని తరగతి గ దులు,రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయు లు, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల హాజరు శాతా న్ని పెంచడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు, వి ద్యార్థులకు అత్యుత్తమ బోధన చేయాలని ఆదేశించారు. అదే విధంగా పాఠశాలలో ఆర్వో ప్లాంట్ తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత విషయమై జాగ్రత్త వ హించాలని వివరించారు. వి ద్యార్థులకు టాయిలెట్ పరిశు భ్రంగా ఉండే విధంగా చూడాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయు. డు వెంకట రమణ, పాల్గొన్నారు.

### పుట్టింటికి దారిలో.. బాలింతకు పుట్టెడు కష్టం

**బోథ్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**



సోనాల మండలంలోని చింతల బోరి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగూడకు చెందిన రేణుక కాన్పు అనంతరం తన శిశువుతో పుట్టింటికి వెళ్లేందుకు దారి కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చింది. రేణుక బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. దీంతో సోమవారం డిశ్చార్జ్ అయ్యి బజార్హత్నూర్ కు చెందిన 102 వాహనంలో తల్లి బిడ్డ తల్లి గారి ఊరైన పెద్దగూడకు బయలుదేరారు. మార్గ మధ్యలో వాగు ఉండి రాళ్లు రప్పలతో వాహనం ప్రయాణించడానికి వీలు లేకుండా ఉండడంతో వాహన పైలట్ భగత్ నవీన్ కుమార్ శిశువును జాగ్రత్త గా తన రెండు చేతులతో ఎత్తుకొని మానవత్వంతో వారిని వాగును దాటించి క్షేమంగా ఇంటికి చేర్చారు. దీంతో ఈ విషయం తెలిసిన గ్రామస్తులు పైలట్ ను అభినందించి ఆయన సేవను కొనియాడారు.

# ముండ్ల పొదలను తొలగించిన యువకులు

**బోథ్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**



సోనాల మండలంలోని గుర్రాల తండా గ్రామ సమీపంలో ఉన్న బైపాస్ రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన ముళ్ళ పొదలను సోమవారం ఆ గ్రామ యువకులు తొలగించారు. మూలమలుపు వద్ద పొదలు రోడ్డుపైకి వచ్చి ప్రమాదకరంగా తయారయ్యాయి. దీంతో ఆ మార్గం కొంతవరకు ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా ఆలోచన చేసిన కొంతమంది యువకులు ఎదురెదురుగా వచ్చే వాహన రాకపోకల సమయంలో ప్రమాదాలకు చోటు ఉండకూడదని సదుద్దేశంతో స్వచ్ఛందంగా యువకులు ముందుకు కదిలి ముళ్ళ పొదలను పూర్తిగా తొలగించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు.వీరి సామాజిక సేవను పలువురు గ్రామస్తులు అభినందించారు.

# నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కోసం సీసీ లకు వివోఏలకు గ్రామ సంఘా ల ఓబీలు సహకారం అందిం చాలి.

**ఇంద్రవెల్లి ఏటీఎం మంజుల.**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 25,( ప్రజా జ్యోతి)**





సెర్ప్ సీఈవో పిడి డిఆర్డిఓ ఆ దే శానుసారంగా ఈనెల 30 లోపు ఇంద్ర ఉన్న లక్ష్యం మేర కు ప్రతి సిసి వివోఏలు క్షేత్రస్థాయిలో వెళ్లి గ్రామ సంఘాల ఓబిల సహకారంతో వయోవృద్ధుల సంఘాలు కిషోర్ బాలికల సంఘాలు వికలాంగుల సంఘాలు బయట ఉన్న మహిళలను సమిష్టిగా కృషి చేయాలని ఇంద్రవెల్లి మండల ఇంద్రాయ మండలం మహిళా సమాఖ్య ఏపీఎం మంజుల అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండల మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దుర్వ చంద్రకళ అధ్యక్షతన ఎమ్మెస్ సమావేశం నిర్వహించారు ఈపీఎఫ్ మంజులా మాట్లాడుతూ సీసీ వారిగా క్లస్టర్లో లక్ష్యం మేరకు పై నాలుగు రకాల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంక్ అకౌంట్ తీయాలని సీసీలను కోరారు. వివో వారిగా సిఐఎఫ్ రిక్వైరీ వివరాలను అధ్యక్షులతో అడిగే తెలుసుకున్నారు. ప్రతి నెల షెడ్యూల్ మీటింగ్ 25 లోపల ఎమ్మెస్ . ఎస్ వి ఈ పి వివో ల సిఐఎఫ్ రిక్వైరీ డిమాండ్ కలెక్షన్ ప్రకారం మండల సమాఖ్య కు రావాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.. ఉట్నూర్ క్లస్టర్ ఎస్ వి ఈ పి ఏపీఎం మాధవ్ మాట్లాడుతూ ప్రతినెల మండల్ సమాఖ్య కు రావలసిన ఎస్వీవిపి డీసీబీ ప్రతి నెల క్రమం తప్పకుండా రికవరీ అయ్యేవిధంగా సీసీ వివో ల పై ఉందని అన్నారు. గత కొద్ది నెలల నుంచి కొన్ని గ్రామ సంఘాల నుంచి అసలు ఎస్వీబీసీఐ రిక్వైరీ రావడం లేదని. గ్రామ సంఘాల అధ్యక్షులు తెలపడంతో శ్రీరామ్ సిఐఎఫ్ రీపేమెంట్ చేపిస్తామని అన్నారు. అనంతరం సెర్ప్ అమలు చేస్తున్న బ్యాంకు లింకేజీ టార్గెట్ అచీవ్మెంట్ ట్యాంక్ లింకేజీ మొండి బకాయిలు వసూలు స్త్రీనిది వసూలు స్వయం సహాయక సంఘాల పనితీరు గ్రామ సంఘాల పనితీరు. కష్టం హైరింగ్ సెంటర్. ఫామ్ నాన్ ఫామ్ ఆక్టివిటీస్. బాంబు ప్లాంటేషన్ ఇంద్రమ్మ హౌసింగ్ లోన్ రుణాల జెండర్ సామాజిక అంశాల పైన చర్చించారు. ఫామ్ డిపిఎం శోభారాణి ఏపీఎం సీసీలతో స్టాప్ రివ్యూ మీటింగ్ నిర్వహించి. వెదరు బాంబు చెట్ల సీసీ క్లస్టర్ వారిగా ఎన్ని చెట్లు డిస్పర్మెంట్ చేశారు ఇంకా మిగిలిన ఉన్న చెట్ల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి సిసి టార్గెట్ ప్రకారం వెదురు చెట్లను వారి యొక్క వివరాలను సెర్ప్ ప్రొఫార్మా ప్రకారం లబ్ధిదారుల యొక్క వివరాలను కొట్టి సెర్ప్ ఆఫీసుకు ఉంటుందని అన్నారు. చెట్లు పంపిణీలో నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. ఈ సమావేశంలో ఫామ్ ఏపిఎం పద్మ ఉట్నూర్ క్లస్టర్ ఎస్ వి ఈ పి ఏపీఎం మాధవ్. ఎమ్మెస్ ఏపీఎం మంజుల సీసీలు మోతిరామ్ జ్యోతి రామ్. సావిత్ర వివో ఏలు ఎమ్మెస్ అకౌంటెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి

**బోథ్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ బోథ్ మండల కేంద్రంలో సిపిఐ నాయకులు చిత్రపటానికి పూలమాలవేసి సోమవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల, ప్రజా సమస్యల పట్ల, కార్మిక కర్షక హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని, గుర్తు చేశారు. అలాగే ఆయన మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని పేర్కొన్నారు. సుధాకర్ రెడ్డి స్ఫూర్తిని అనుసరిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని సిపిఐ నాయకులు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గోవర్ధన్. మండల కార్యదర్శి ఎల్ నరేష్ పట్టణ కార్యదర్శి. కార్తీక్. దాస్. భోజన్న. మున్సిఫ్, బి.సాయి,ఉదయ్ పాల్గొన్నారు



# ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నీరటి రామ్ ప్రసాద్ పటేల్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు



**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మరుగుదొడ్లు ,వాటర్ సప్లై సరిగ్గా లేకపోవడంతో నిరుపయోగంగా ఉంటున్నాయని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ ఎస్ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు, సోమవారంఈ విషయం మీద మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు . అనంతరం మాట్లాడుతూ, మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో వాటర్ సప్లై సరిగ్గా లేకపోవడం వల్ల ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించినప్పటికి విద్యార్థులు వాటిని ఉపయోగించుకోలేక పోతున్నారని,,మరుగుదొడ్లుకు సంబంధించి కొన్ని పైప్ లైన్లు పగిలిపోయి మూత్రశాలలకు సంబంధించినవి లీకేజీ కూడా అవుతుం దని, దాని వల్ల విద్యార్థులు అనేకమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల విద్యార్థులు కొందరు అనారోగ్య పాలవుతున్నారని దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యం మాత్రమే తప్ప మరేమీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు,దీని వల్ల ముఖ్యంగా విద్యార్థినిలు తీవ్రమైన ఇబంధులు ఎదుర్కొంటున్నారుకాబట్టి ఇలాంటి మౌళిక వసతుల లోపం విద్యార్థుల హాజరు,ఆరోగ్యం, విద్యాప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు . కావున అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి.

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్ కడార్ల నర్సయ్య

**జన్నారం,ఆగస్టు25(ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కడార్ల నర్సయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధనకై బీసీ జాతీయ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు సోమవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, విద్య ఉద్యోగాలను చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే ప్రతిగటిస్తామని తెలిపారు.జన్నారం మండల మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఆడేపు లక్ష్మీనారాయణ, బాలసాని శ్రీనివాస్ గౌడ్, గూడ అశోక్, పురుషోత్తం, దాసరి శ్రీనివాస్, పోడేటి సతీష్, కోడిజుట్టు రాజన్న, పిల్లి మల్లయ్య, వొల్లాల నర్సాగౌడ్, గుడ్ల రాజన్న, రమేష్, ఐలవేణి రవి, అప్పాల జలపతి, మామిడి విజయ్, రాగుల శంకర్, కస్తూరి భూమన్న, మహేష్, పాల్గొన్నారు

# పండగలలో వినాయక చవితి ముఖ్యమైన పండగను పర్యావరణ హితంగా జరుపుకోవాలి

## ఈడి ఎస్టిపిపి సిహెచ్. చిరంజీవి

## ఎస్టిపిపి లో పర్యావరణహిత మట్టి వినాయకుల పంపిణి

**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



మన పండగలలో వినాయక చవితి ముఖ్యమైన పండగని ఈ పండుగను అందరం పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఈడి ఎస్టిపిపి సిహెచ్. చిరంజీవి పిలుపు నిచ్చారు. సింగరేణి ఎస్టిపిపి లోని పరిపాలన భవనంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సోమవారం పర్యావరణహిత మట్టి వినాయకులను ఉద్యోగులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈడి ఎస్టిపిపి సిహెచ్. చిరంజీవి , జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడి సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేయబడిన వినాయకుల వలన జల కాలుష్యం జరిగి జలచరాలు నశించి, వాటి మనుగడ ప్రశ్నార్థకంగా తయారైనదన్నారు. సింగరేణి సంస్థ, మన ప్లాంటు కూడా పర్యావరణచర్యల్లో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, వాటిలో భాగంగా నేడు ఎన్విరాన్మెంటల్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో ఈ మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు అందిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం (పిసిఎస్) ఎం. నరసింహ రావు , ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ , ఏజిఎం (ఫైనాన్స్) మురళీధర్ , ఏజిఎం(ఈ అండ్ ఎం) మదన్మోహన్ , ఏజిఎం(సోలార్) ఎస్ శ్రీనివాస్ , డీజీఎం(ఆపరేషన్స్ సి అండ్ ఐ) కే శివ ప్రసాద్ , డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, డీజీఎం (ఎన్విరాన్మెంట్) వాసుదేవ మూర్తి , మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి , ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్

**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో సోమవారం స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు .ఈ ఎన్నికల్లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి .అనూష, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం . జ్యోతి , కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్,వైస్ కెప్టెన్, కల్చరల్ సెక్రెటరీ , లైబ్రరీ సెక్రటరీ, మెస్ సెక్రటరీ , హైజిన్ సెక్రటరీ పలు విభాగాలలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్-1, ఎన్ఎస్ఎస్-2 కోఆర్డినేటర్లు కె. రజిత, జి. ప్రభావతి, ఇతర సభ్యులు విజయవంతంగా నిర్వహించారు. .




# కార్మికుల శ్రేయస్సే ఐఎన్టియుసీ యూనియన్ ప్రధాన ఎజెండా

## త్వరలోనే సింగరేణి కార్మికులకు లాభాల వాటా

### బి.జనక్ ప్రసాద్, సెక్రటరీ జనరల్, ఐఎన్టియుసీ, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు , తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్

**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



కార్మికుల శ్రేయస్సే ఐఎన్టియుసీ యూనియన్ ప్రధాన ఎజెండాగా అందరూ నిస్వార్థం గా పనిచేయాలని సెక్రటరీ జనరల్, ఐఎన్టియుసీ, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు , తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ కోరారు . సోమవారం ఐఎన్టియుసీ యూనియన్ లో కొంత మంది చేరికల సందర్భంగా ఆయన మాట్లాడారు.త్వరలోనే కార్మికులకు లాభాల వాటా, ఇతర ప్రయోజనాలు అందించేందు కు యాజమాన్యంతో పాటు, ప్రభుత్వ స్థాయిలో కూడా తీవ్ర ప్రయత్నాలు జరుపుతు న్నట్టుగా ఆయన తెలిపారు .ఏఐటీయుసీ యూనియన్లో 16 సంవత్స రాలుగా సుదీర్ఘకాలంగా క్రియాశీలకంగా పనిచేసిన శ్రీరాంపూర్ ఏరియా ఇందారం గని -1ఎ , ఎస్డిఎల్ ఆపరేటర్ బి. తిరుపతి,ఐఎన్టియుసీ లో చేరారు . ఏఐటీయుసీ యూనియన్ లో క్రియాశీల సభ్యునిగా, అలాగే ఇందారం గని -1ఎ ఎస్డిఎల్ ఆపరేటర్ గా కార్మికులకు ఇంచార్జ్గా సేవలందించిన తిరుపతి ఏఐటీయుసీ విధానాలు కార్మిక ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయనే కారణంతో విభేదిస్తూ తన తోటి ఉద్యోగులతో కలిసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్యక్షతన యూనియన్లో చేరారు. ఈ సందర్భంగా బి. జనక్ ప్రసాద్, ఆయనకు యూనియన్ కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించి, బి. తిరుపతిని శ్రీరాంపూర్ ఏరియా ఎస్డిఎల్ కార్మికుల ఇంచార్జ్గా నియమించారు. అలాగే ఎస్ ఆర్ పి -1 మైన్ ఓవర్మెచల్ల చంద్రశేఖర్, న్ ను శ్రీరాంపూర్ ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగస్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, మెంద వెంకన్న, బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.



# సినిమా ఇండస్ట్రీ చాలా పెద్దదని, జూనియర్ ఆర్టిస్టుల సమస్యలు చాలా కఠినంగా ఉంటాయి

## ఆరోగ్యశ్రీ సదుపాయం, ఇందిరమ్మ ఇళ్ళు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను

### కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సినిమా ఇండస్ట్రీ చాలా పెద్దదని అనుకుంటారు కానీ జూనియర్ ఆర్టిస్టుల సమస్యలు చాలా కఠినంగా ఉంటాయని వరంగల్ లోనే తాను చదువుకుంటున్న సమయంలో తెలిసిందని కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి అన్నారు . జూనియర్ ఆర్టిస్టులకు ఆరోగ్యశ్రీ సదుపాయం, ఇందిరమ్మ ఇళ్ళు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు . సోమవారం తెలంగాణ మూవీ టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుష్కర మహోత్సవం కార్యక్రమంలో మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అసోసియేషన్ సభ్యులు మంత్రి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున ఆర్టిస్టులకు పూర్తి భరోసా ఇస్తూ త్వరలోనే ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఆర్టిస్టులకు కావలసిన ఆఫీస్ బిల్డింగ్ కోసం కలెక్టర్ కు లేఖ రాసినట్టు, ముఖ్యమంత్రికి కూడా దీనిపై ప్రస్తావన చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్టిస్ట్ పెన్షన్ విషయంలో ఢిల్లీ స్థాయిలో కూడా ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ క్యాస్టింగ్ మినిస్ట్రీకి లేఖ రాసి ప్రయత్నాలు చేస్తామన్నారు .





# టి.డబ్ల్యూ.జే.ఎఫ్. కొమురం భీం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక.



**కాగజ్ నగర్, టౌన్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని త్రిశూ ల్ పహాడ్ పైన గల మార్వడి ఫంక్షన్ హాల్ లో సోమవారం టి.డబ్లూ జే . ఎఫ్. మూడవ మహా సభలు , ఎన్నికలు. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టి, డబ్లూ.జే . ఎఫ్. అధ్యక్షులు, ఫౌండర్ మామిడి సోమయ్య, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను త్వరలోని పూర్తి స్థాయిలో పరష్కరించేదుకే నూతనంగా జిల్లా కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా కొమురంభీమ్ జిల్లా టి.డబ్లు. జే . ఏఫ్ కమిటీ నీ ఎన్నుకోవడం జరిగినది. జిల్లా అధ్యక్షులు గా వడ్నాల వెంకన్న(సూర్య) ఉపాధ్యక్షులు గా తెలీవర్ మోహన్ (సూర్య ), ఫైయజ్ (మున్సిఫ్ ఉర్దూ డైలీ ), అర్షద్ అలీ (చార్మినార్ ఎక్స్ ప్రెస్), జిల్లా కార్యదర్శిగా వంగరి ప్రవీణ్ (ప్రజా జ్యోతి ), సంయుక్త కార్యదర్సులుగా కడారి శ్రీనివాస్ (ఒమేగా న్యూస్ ), తాజ్ (సూర్య ), ఇంద్రశేన్ (తెల్కపల్లి పవర్ ), కోశాధికారి గా అన్నబోయిన రాజు (నంది దత్రిక ), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సిర్పరు మేరాజ్ హుస్సేన్ (హన్స్ ఇండియా ), ఆసిఫాబాద్ నగేష్ (క్యు న్యూస్ ), నేషనల్ కౌన్సిల్ మెంబెర్ గా ఈర్ల సునీల్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగినది, అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు, జిల్లా పాత్రికేయులు రాష్ట్ర కార్యవర్గ నాయకులను ఘనంగా సన్మానించారు. మరియు నూతనముగా ఎన్నికైన వారిని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

### సింగరేణీయులకు డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు

**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదామని సింగరేణీ డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సింగరేణి ఉద్యోగులకు , వారి కుటుంబాలకు పులుపు నిచ్చారు. వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్నది సింగరేణి సంస్థ అని , పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలన్నారు . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నీరు రాదు!ప్రజల అవసరాలు తీరవు?

**మంచిర్యాల రూరల్ ఆగష్టు 25(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీ వాసులకు మౌలిక అవసరాలు తీర్చుకోవడానికి అప్పటి పురపాలక సంఘం బోర్ వెల్ మోటర్లు, పంపులు ఏర్పాటు చేయడం జరిగింది. బోరెవెల్ మోటర్ పంపులు 3 నెలల కాలం నుండి పనిచేయక కాలనీ వాసులు వారి మౌలిక అవసరాలు తీర్చుకోవడానికి నానాతంటాలు పడుతున్నారు. కాలనీవాసులు వారి సమస్యను మాజీ తాజా ప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహిస్తున్నారు. నాయకులు సైతం ఓట్ల కోసం మాత్రమే ఓటర్ల తలుపులు తడుతున్నారు తప్పితే వారి సమస్యలను పట్టించుకునే నాధుడు ప్రజలకు అగుపించడం లేదు. ప్రస్తుతం పురపాలక సంఘం నుండి కార్పొరేషన్ ఏర్పాటు జరిగి 4నెలలు కాలం గడుస్తున్న క్రమంలో కార్పొరేషన్ ఎన్నికలు లేకపోవడంతో పాలకవర్గం లేకపోవడంతో ప్రజలు వారి సమస్యలను అధికారులకు, మాజీ ప్రజాప్రతినిధులకు చెప్పుకున్న ఫలితం దక్కడం లేదు. ఇప్పటికైనా కార్పొరేషన్ కమిషనర్ స్పందించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



# సుఖ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల రూరల్ ఆగష్టు 25(ప్రజాజ్యోతి)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ ఆదేశాల మేరకు డా. సుధాకర్ నాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎయిడ్స్ అండ్ లెప్రసీ సుఖ వ్యాధులపై బాలుర జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల కోసం హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా టుకే రన్ నిర్వహించారు. టూకే రన్ లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పైన అవగాహన కల్పిస్తూ వారి గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా హెచ్ఐవి, ఎయిడ్స్ పైన కార్యక్రమాలు కార్మెల్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీలిమ



కోఆర్డినేటర్ హెచ్ఐవి, ఎయిడ్స్,డా. శివ ప్రతాప్,డా.ఫఅల్లాడి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు సిహెచ్ఓ ఐ.సి.టి.సి ఎన్జీవోలు సంఘాలు,బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి తదితరులు పాల్గొన్నారు.



# అలుపెరుగని మాజీ సీనియర్ క్రీడాకారుడు యాది రెడ్డికి ఘన సన్మానం

మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):



40 సంవత్సరాలుగా అలుపెరుగని క్రీడాకారునిగా, క్రీడలకు సింగరేణిలోనే కాక జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించిన శ్రీరాంపూర్ ఏరియా మాజీ ఉద్యోగి సీనియర్ ,క్రీడాకారుడు గూడూరు యాదిరెడ్డి కి ఘన సన్మానం చేశారు . యాది రెడ్డి అంటేనే ప్రగతి స్టేడియం ప్రగతి స్టేడియం అంటేనే యాది రెడ్డి అనే గుర్తు లేదా బిరుదును అక్కడి క్రీడాకారుల తో పాటు మహిళల క్రీడాకారుల ద్వారా పెర్రు సంపాదించడం విశేషం గా వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు .సింగరేణి లో 11,డిసెంబర్ 2015 లో పదవి విరమణ చేశారు . కరీంనగర్ లో నివాసం ఉంటూ క్రీడకారులకు తనకు ఉన్న అనుభవంతో తగు సూచనలు, సలహాలు ఇస్తూ కరీంనగర్ లో కూడా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు . గోలేటి టౌన్షిప్ లో 71, వ ,మెన్ ,అండ్, ఉమెన్స్, స్టేట్ లెవెల్. బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా, సీనియర్ క్రీడాకారుడు గూడూర్ యాది రెడ్డి ని ,సిర్పూర్ కాగజ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరిబాబు ముఖ్య అతిటిగా పాల్గొని శాలువా , పుష్ప గుచ్చం , మేమెంటో తో సత్కరించారు .శ్రీరాంపూర్ ఏరియా లో ప్రగతి స్టేడియం శ్రీరాంపూర్ లో 7608 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దరని యను కొనియాడారు . ఈ కార్యక్రమంలో గోలేటి డివిజన్ జి,ఎం, ఎం ,విజయభాస్కర్ రెడ్డి , డివిస్పి శ్రీనివాస్ రెడ్డి , కరీంనగర్ రాష్ట్రబాల్ బ్యాడ్మింటన్ ప్రెసిడెంట్ , బాల్ బ్యాడ్మింటన్, ఒలంపిక్ అసోసియేషన్, చీఫ్ ,అడ్వైజర్, నారాయణ రెడ్డి లు పాల్గొని ఆత్మీయ సన్మాన గ్రహీత గూడూరు యాదిరెడ్డిని సన్మానించారు .

## అర్హులైన వృద్ధులకు వికలాంగులకు వితంతులకి పెన్షన్ మంజూరు చేయాలి.



తాండూర్ ఆగస్టు 25( ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బిజెపి తాండూర్ మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేశారు అనంతరం మండల తహశీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు.డిమాండ్స్ అర్హులైన పేదలకి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి. అర్హులైన వృద్ధులకు వికలాంగులకు వితంతులకి పెన్షన్ మంజూరు చేయాలి .ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ,జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,రాష్ట్ర సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి,మండల ప్రధాన కార్యదర్శులు పుట్ట కుమార్, మామిడి విగ్నేష్,సీనియర్ సతీష్ అరికల శంకర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు నిర్ణయించి చెల్లించాలి

### ఏఎన్సీ టార్గెట్లతో అధికారుల వేధింపులు ఆపాలి

### పీహెచ్సీలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

### దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి

### జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ఆందోళన, కలెక్టర్ కు వినతిపత్రం




మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

ఆశాలకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు నిర్ణయించి చెల్లించాలని, ఏఎన్సీ టార్గెట్లతో అధికారుల వేధింపులు ఆపాలని, పీహెచ్సీలలో కనీస సౌకర్యాలు కల్పించాలని సీఐటీయు మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు . ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్నా , ఆశా వర్కర్ల సమస్యలను మాత్రం పరిష్కరం చేయట్లేదని, కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఆశాలకు నేడు గుర్తింపు, గౌరవం కూడా లేదన్నారు . ధరలు పెరుగుతున్న వాటికీ అనుగుణంగా వేతనాలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదని, వేతనాలు పెంచుమని ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలను పట్టించుకున్న పరిస్థితి లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఆశాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాలు వర్తింపచేయాలన్నారు . ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి శోభ మాట్లాడుతూ, 20 ఏళ్ళుగా పని చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషకం పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందని, పారితోషకాలు తగ్గిస్తామని చెప్పడం సరైంది కాదని, తగ్గిస్తే ఊరుకోమన్నారు . సుప్రీం కోర్ట్ తీర్పును కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా కనీస వేతనాలను చెల్లించకుండ ఆశ వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని, ఏ.ఎన్సి.సి టార్గెట్స్ తో ఏ.ఎన్.ఎం లు.. మెడికల్ ఆఫీసర్ లు ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు .సబ్ సెంటర్ డ్యూటీలను తీసివేయాలని, జిల్లా మాత శిశు ఆసుపత్రిలో ఆశ వర్కర్లకు కేటాయించిన ప్రత్యేక గదిని ఆశాలకు ఇవ్వాలని, పీహెచ్సీలలో ఆశాలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు . ప్రతి నెల జీతం రిపోర్ట్ చేసే ఏ.ఎన్.ఎం లల్లో కొంతమంది ఆశాలతో వారి రిపోర్ట్ లు కూడా ఆన్లైన్ చేస్తేనే జీతం చేస్తామని బెదిరిస్తున్నారని ,ఆశాల పట్ల బెదిరింపులను ఆపాలని, ప్రతి నెల నెల వేతనాలు, అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రకాష్, చల్లూరి దేవదాస్ , అంబటి లక్ష్మణ్ సిఐటియు మండలల కన్వీనర్లు, పాయిరాల రాములు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి , సరోజ, విజయలక్ష్మి , కవిత, లీలావతి, సువర్ణ, అరుంధతి, లక్ష్మి, ఆశా పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్!సంక్షేమ హాస్టళ్లపై కనికరించండి!

### యుఎస్ఎఫ్ఐ మిట్టపల్లి తిరుపతి

నస్పూర్, 25 ఆగస్టు, ప్రజా జ్యోతి



మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన యుఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి కోరారు.విద్యార్థుల అభ్యాసం, ఆరోగ్యం, భవిష్యత్తు అన్నీ ఈ హాస్టళ్లపై ఆధారపడి ఉన్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్లలో వసతి గృహాల పరిస్థితి అద్దెభవనాల స్థాయిలో ఉందని, విద్యార్థులు నిత్యజీవితంలో కనీస సౌకర్యాలు కూడా లేక నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. పాఠశాల వయసులో ఉన్న విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, నీరు, విద్యుత్, వసతి, శానిటేషన్, ఆహారం వంటి సమస్యలతో పోరాడాల్సి వస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన హాస్టల్ మెనూను అమలు చేయడంలో నిర్వాహకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందడం లేదని, దాంతో వారి ఆరోగ్యం దెబ్బతింటోందని అన్నారు. ప్రతి హాస్టల్లో ఇదే దుస్థితి కొనసాగుతుండటంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యత. విద్యార్థుల సమస్యలను విస్మరించడం అనేది భవిష్యత్తు తరాలను నిర్లక్ష్యం చేసినట్లే అవుతుంది. అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరిపి, లోపాలు సరిదిద్దే చర్యలు తీసుకోవాలి" అని మిట్టపల్లి తిరుపతి స్పష్టం చేశారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే, భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి సమస్య పరిష్కారం కోసం పోరాటాన్ని ముదిర్చే తప్ప మాకు మార్గం లేదని హెచ్చరించారు.

## మాజీ జడ్పీ వైస్ చైర్పర్సన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు,

దండేపల్లి, ప్రజాజ్యోతి:మండలంని మేదరిపేట గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యురాలు,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ ప్రవీణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం వారి కుటుంబ సభ్యులను మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ రెడ్డి కుటుంబానికి తమ అండగా ఉంటామని అన్నారు.అయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ బిఆరెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతులను పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం....



నస్పూర్,25 ఆగస్టు, ప్రజా జ్యోతి

ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించే తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యం జరిగి జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల యజమానులకు నోటీసులు

తాండూర్ ఆగస్టు 25 ప్రజా జ్యోతి

మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు తాండూర్ మండల పరిధిలోని రేచిని గ్రామంలో పంచాయతీ అధికారి శ్రీనివాస్ దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. దుకాణాల ముందు మరియు పరిసరాల ప్రాంతాలలో చెత్తాచెదారం వేస్తే వారిపై జరిమానా విధించడం జరుగుతుందని వారన్నారు అలాగే ప్రతి ఒక్కరు శుభ్రత పాటిస్తూ తమన్న ప్రదేశాన్ని శుభ్రంగా పెట్టుకుంటే ఎలాంటి సీజనేబుల్ వ్యాధులు రావని వారన్నారు. .



# యూరియా ను రైతులకు పూర్తిస్థాయిలో అందించాలి

## కొండు బానేష్, జిల్లా కార్యదర్శి, రైతు సంఘం

మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):




మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా రైతులకు యూరియాను పూర్తిస్థాయిలో అందించాలని రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు . వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్. డీసీఎంఎస్. హాక. పిఎసి ఎస్ సెంటర్ల ద్వారా రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్న డీలర్లపై తనిఖీలు చేపట్టాలని, యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల షాపులను రద్దు చేయాలన్నారు .రైతులకు ఎరువులను సబ్సిడీ ద్వారా ఇవ్వకుండా అధికంగా వసూలు చేస్తున్న డీలర్ల లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేయాలని, యూరియా ఎంఆర్ పి 266.5 రూపాయలు ప్రభుత్వం నిర్ణీత రేటు కంటే ఎక్కువ నమ్ముతున్న డీలర్లపై కేసులు నమోదు చేయాలన్నారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని రైతులను నిలువునా దోచుకుంటున్న వ్యవహారంపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టడం లేదని, ప్రభుత్వ నిర్ణీత ధరలకే డీలర్లు అమ్మకాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, సబ్సిడీ ద్వారా రైతులకు అందాల్సిన ఎరువులు పక్కదారి పట్టకుండా. దళారుల చేతులలోకి పోకుండా చూడాలన్నారు. ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టకపోవడం వల్ల దళారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రైతులని నిలువునా దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి గ్రామ. మండల కేంద్రాలలో కొనసాగుతుందని, ఒక్కో యూరియా బస్తా మీద 80 నుంచి 100 వరకు వసూలు చేస్తున్నారని, కానీ రైతులకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు . ఫర్టిలైజర్ షాపులపై అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని, ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు యూరియా తదితర ఎరువుల కొరత సృష్టించి పేద, మధ్య తరగతి రైతులకు అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఊరుకోక ఎరువుల దుకాణాలు ఏర్పాటు చేసుకొని పేద మధ్య తరగతి రైతుల నడ్డి విరుస్తున్నారని, ఫర్టిలైజర్ దుకాణాలపై అధికారులు తనిఖీ చేస్తూ వారి పైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులను ఐక్యం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

# కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి కాలయాపన:టీడబ్ల్యూజేఎఫ్

జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరు

-టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేయండి

-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

-ఘనంగాకొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ

జిల్లా నూతన కమిటీ ఎన్నికలు

ఆసిఫాబాద్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే)ను బలోపేతం చేయడం ద్వారా పాత్రికేయుల అనేక సమస్యల పరిష్కారం అవుతాయని, పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య పిలుపునిచ్చారు.పాత్రికేయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు.సిర్పూర్ కాగజ్ నగర్ లోని త్రిశూల్ పహాడ్ హాల్ లో (టీడబ్ల్యూజేఎఫ్) కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య మాట్లాడారు..పాత్రికేయులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని కొనియాడారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సంఘం ఏకైక టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని తెలిపారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ సంఘం బలపడుతుందని, ఈ నేపథ్యంలో కొందరు అవగాహన లోపంతో ఫెడరేషన్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను అభినందించారు. జిల్లాలో మరింతగా సభ్యత్వం పెంచి సంఘాన్ని బలమైన శక్తిగా తయారు చేయాలని కోరారు.అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులందరికీ పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని ఆరోపించారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్లు వేస్తూ కాలయాపన చేస్తున్నదని,ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి, వారికి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

## జిల్లా నూతన కమిటీ ఎన్నికలు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఆసీఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొంది. అధ్యక్షుడుగా వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఫయాజ్,మోహన్, హర్షద్ అలీ, జిల్లా కార్యదర్శిగా ప్రవీణ్,సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, తాజ్ ఖాన్, ఇంద్రసేన్, కోశాధికారిగా రాజు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హుస్సేన్, ఏ.నగేష్, నేషనల్ కౌన్సిల్ మెంబెర్ గా సునీల్ కుమార్ లను తదితరులను ఎన్నుకోవడం జరిగిందని,తెలిపారు. ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య ప్రకటించారు.కార్యక్రమంలో పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం



**దండేపల్లి, ప్రజాజ్యోతి :**

మండలంలోని ఇటీవల కాలంలో వెలగనూరు గ్రామనికి చెందిన అక్కల సత్తయ్య మరణించడంతో సోమవారం వారి కుటుంబా సభ్యులను మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు పరామర్శించారు,బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన అక్కల సత్తయ్య పేరుతొ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు 50 మంది యువకులు రక్త దానం నిర్వహించారు, కుటుంబ సభ్యులకు నడిపెల్లి దివాకర్ రావు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విజత్ రావ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియా, నానో డిఏపి ఎరువుల వాడకం పై అవగాహన.

**జన్నారం,ఆగస్టు25(ప్రజాజ్యోతి)**




మండలంలోని చింతగూడ గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్స్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఐతే శ్రీను పత్తి క్షేత్రంలో నానో యూరియా మరియు నానో డీఏపీ ఎరువుల పిచికారి మీద క్షేత్ర ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి సంగీత నానో యూరియా మరియు నానో డిఏపి ఎరువుల వినియోగము వల్ల కలిగే లాభాల గురించి వివరించారు.వీటి వాడకం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకత మరియు నాణ్యత ను మెరుగుపరుస్తుందని, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో లు లవన్ కృష్ణ,సాయి, రైతులు సీపతి మల్లేష్,సీపతి కిషన్, గాజుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# హరిణి సత్య నారాయణలను సన్మానించిన జి.స్వరూప రాణి దేవేందర్.



**మందమర్రి , ఆగష్టు 25(ప్రజాజ్యోతి):**

మందమర్రి సింగరేణి డైరెక్టర్ సత్య నారాయణ హరిణిలను సోమవారం ఇల్లందు క్లబ్ వేదికగా జి.స్వరూప రాణి దేవేందర్ ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ సత్యనారాయణ పదవి విరమణ నేపథ్యంలో ఏరియా లోని ఇల్లందు క్లబ్ వేదికగా నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో మహిళ క్లబ్ అధ్యక్షురాలు జి.స్వరూప రాణి, మహిళ క్లబ్ కమిటీ సభ్యులు డి.హరిణి సత్య నారాయణలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వరూప దేవేందర్ మాట్లాడుతూ డైరెక్టర్ సత్యనారాయణ సింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం సేవలు అందించారని సింగరేణి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. పదవి విరమణ అనంతరం సత్యనారాయణ హరిణిల శేష జీవితం ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. అనంతరం డైరెక్టర్ సత్యనారాయణ సతీమణి డి.హరిణి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసే యాజమాన్యానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలను తెలియజేశారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తుంది

**-బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి**

**దండేపల్లి, ప్రజాజ్యోతి**




:ఆరు గ్యారంటీ ల పేరుతో పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్ వేరబెల్లి అన్నారు. సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి కేవలం కొందరికి మాత్రమే చేసి రైతులను మోసం చేసిందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మహిళలకు నెలకు 2500, కౌలు రైతులకు ఏడాదికి 12,500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి అనేక హామీలు ఇచ్చి పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అదే విధంగా స్థానికంగా సాగు నీరు సమస్య తీవ్రంగా ఉందని సాగు నీరు సమస్యను పరిష్కరించాలని, ఉన్నత విద్యకు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బందెల రవి గౌడ్, మాదవరపు వెంకట రమణ రావు, గోపతి రాజన్న, గాదె శ్రీనివాస్, పత్తిపాక సంతోష్, ముత్తె అనిల్, బెడద సురేష్, చిట్ల శ్రీనివాస్, బొప్పు కిషన్, గుండా ప్రభాకర్, డంక లక్ష్మణ్, ఎంబడి సురేందర్, తులసి, గడికొప్పుల సురేందర్, సత్తన్న, వనపర్తి రాకేష్, గుండా రవీందర్,లక్ష్మి నారాయణ, బోడ సత్యనారాయణ, నర్సింగ్ నాయక్, కనకంగి కుమార్, బిల్లకూరి రమేష్ పాల్గొన్నారు.

# మండల స్థాయి బోధనోపకరణాల మేళా



**కాసిపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

కాసిపేట ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణముల ( టి ఎల్ ఎం /ఐ ఎల్ ఎమ్ ) మేళా నిర్వహించబడింది మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తమ సృజనాత్మక ప్రతిభను ప్రతిబింబించే బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ మేళాను జిల్లా విద్యాధికారి యాదయ్య ప్రారంభించి ప్రతి బోధనోపకరణాన్ని నిశితంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల సృజనాత్మకతను



అభినందించారు ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి బోధనోపకరణాలు విద్యార్థుల్లో అభ్యాసం పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడతాయని. ప్రతి పాఠశాలలో బోధనోపకరణాల వాడకాన్ని ప్రోత్సహించాలి" అని అన్నారు.బోధనోపకరణాలు విద్యార్థి-కేంద్రిత బోధనలో కీలక పాత్ర పోషిస్తాయి.అని ఉపాధ్యాయులు బోధనోపకరణాల ద్వారా విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా బోధించాలి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు చౌదరి సత్యనారాయణమూర్తి విజయలక్ష్మి పాల్గొనగా. ఈ మేళా ఏర్పాట్లను మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామి సమన్వయం చేయగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మామిడిపెల్లి సాంబమూర్తి, రమేష్ రాథోడ్, సుధాకర్ పర్యవేక్షించారు ఈ మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ బోధనోపకరణాల వినియోగాన్ని వివరించి విద్యా రంగం అభివృద్ధికి ఇది ఒక ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# అంబెడ్కర్ ని ఆదర్శంగా తీసుకొన్న ఓబీసీల పితామహుడు బిపిమండల్



**వాంకిడి,ఆగస్టు25(ప్రజాజ్యోతి )**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని భారత దేశంలోని బి సి, ఓబీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ తీసుకొచ్చిన బి పీ మండల్ వారి పితామహులు అయ్యారని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,బౌద్ధ గురూ బంతే భరద్వాజ్ లు అన్నారు.సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన మండల్ కమిషన్ చైర్మెన్ బి పీ మండల్ 107వ జయంతి సందర్భంగా పాల్గొని వారు మాట్లాడారు.1978 డిసెంబర్ లో అప్పటి ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ పౌర హక్కుల కమిషన్ వేసి 1990 డిసెంబర్ 31 వరకు నివేదిక ఇవ్వాలని,దానికి బిపి మండల్ ని చైర్మెన్ గా నియమించారని వారు పేర్కొన్నారు.వారి నివేదిక ప్రకారం అన్ని ప్రభుత్వసంస్థల్లో, విద్య,ఉద్యగ అవకాశాల్లో వారి నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని సిపరస్సు చేశారని, చేసి బీసీ లకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించారని వారు తెలిపారు.

# పెద్దపల్లి మున్సిపాలిటీ మేనేజర్ మామిడిపల్లి లింగయ్యకు ఘన సన్మానం

## పాల్గొన్న మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు

**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

పెద్దపల్లి మున్సిపాలిటీ మేనేజర్ మామిడిపల్లి లింగయ్యను సోమవారం మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, పెద్దపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద,గుండవేణి స్వామి, కాసిపేట ఉదయ్, అడ్లూరి గంగారాం, కావ్వంపల్లి మారుతీ, పోలుదాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెన్నూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

## చెన్నూరు పట్టణ సిఐ పోలినేని దేవేందర్ రావు

## చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం

## కంటి ఆపరేషన్ కోసం 48 మంది రేకుర్తి ఆసుపత్రి కి తరలింపు

## మంచిర్యాల జోన్ ఛైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్

**మంచిర్యాల, 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

చెన్నూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని చెన్నూరు పట్టణ సిఐ పోలినేని దేవేందర్ రావు కొనియాడారు. చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం ను సోమవారం నిర్వహించి కంటి ఆపరేషన్ కోసం 48 మంది రేకుర్తి ఆసుపత్రి కి తరలించడం జరిగిందని మంచిర్యాల జోన్ ఛైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ వివరాలను మంచిర్యాలలో తెలిపారు . డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి, కరీంనగర్ సౌజన్యంతో,చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పడమటింటి కృష్ణమూర్తి ఫంక్షన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు పట్టణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోలినేని దేవేందర్ రావు పాల్గొని మాట్లాడారు. ప్రాణాపాయంగా ఉన్నప్పుడు, అత్యవసర పరిస్థితిలలో రక్తం అవసరం ఉంటుందన్న అవసరాన్ని గ్రహించి రక్త దాన శిభిరాలు నిర్వహించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల వారికి అందజేయడం,కంటి శిభిరాల ద్వారా నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం అనేది చాలా గొప్ప విషయమన్నారు .ఇలాంటి గొప్ప కార్యక్రమాలను బాధ్యతతో నిర్వహిస్తున్న చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతికి, క్లబ్ బృందానికి ప్రత్యేక అభినందనలని, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న తన ప్రోత్సహం ఎల్లప్పుడు ఉంటుందని, చెన్నూరు పరిసర ప్రాంత ప్రజలు చెన్నూరు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఈ కంటి శిభిరానికి 120 మంది పేర్లు నమోదు చేసుకొని, బి పి, షుగర్, కంటి పరీక్షల అనంతరం 48 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు,వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రి కి పంపించినట్లు మంచిర్యాల జోన్ ఛైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ తెలిపారు. ఐ పెషేంట్ లకు, వారి వెంట వెళ్లే వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత భోజన వసతి ఉంటుందని, మంగళవారం కంటి ఆపరేషన్ తరువాత బుధవారం నాడు చెన్నూరు కు తిరిగి వస్తారన్నారు .ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎస్ ఐ సుబ్బారావ్, మంచిర్యాల జోన్ ఛైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ ,ఐ క్యాంపు డాక్టర్ జ్యోతి, డాక్టర్ కుదుషా, చెన్నూరు లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ నిమ్మల సాగర్,ఐ క్యాంపు చైర్మన్ లయన్ బెల్లంపల్లి నాగరాజ గౌడ్, కో చైర్మన్ లయన్ మాదాసు కిష్టయ్య,లయన్ సభ్యులు కప్ప ప్రతాప్ సింగ్,ప్రకాష్ బాబు, కట్ట సదానందం, జక్కుల సత్యనారాయణ, పున్నం చందు, మోర్ల మధుకర్, రాజబాబు, కొల్లూరి శంకర్, నాథంగారి సత్యనారాయణ, పడమటింటి శ్రీనివాస్,మంచాల రాజబాబు, రవీందర్ గౌడ్, ఆర్ .యంపి డాక్టర్ స్వామి, పాల్గొన్నారు.







# శత్రు శేషం తీర్చుకున్నాకే పోతా

**....నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా**

**నా ఆరోగ్యం కోసం పూజలు చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**


**తనపై ఆరోపణలు నిరాధారం నిరూపిస్తే రాజీనామా చేస్తాను**

**ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి**

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**మంచిర్యాల,ప్రతినిధి 25, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం వల్లే తానూ ఆరోగ్యంగా ఉన్నానని నా ఆరోగ్యం కోసం పూజలు చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలని ,శత్రుశేశం తీర్చుకున్నాకే పోతా అని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు . మంచిర్యాల పట్టణంలోని నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమవారం ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. పలు విషయాలపై మాట్లాడారు. మంచిర్యాల నా కంచుకోట ఎవ్వరిని రానీయ్యనని, అభివృద్ధికి అడ్డుపడితే రోడ్డు రోలర్ ఎక్కిస్తా అని, పేత్ర అమాసకు స్త్రీ శక్తి భవనం ప్రారంభం అవుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా ఆశయం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి పెడతానని, . ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మంచిర్యాల్ కేంద్రంలో నిర్మిస్తున్న 650 పడకల ఆసుపత్రి త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. తన నియోజక వర్గం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేని బిఅరేస్ ,బిజెపి లాంటి ప్రతి పక్షాలు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వాటిని నిరూపిస్తే రాజీనామా చేస్తానని మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధి విషయంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులతో బహిరంగ చర్చకు సిద్ధమని మంచిర్యాల ఎమ్మెల్యే సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హైదరాబాద్ కు సరి సమానంగా నిలబెడతానని , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని లేనటువంటి 400 మెగావాట్ల సబ్ స్టేషన్, మంచిర్యాల 220 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను, లక్షెట్టిపేట్ లో,130 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను, నస్పూర్ లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయని తెలిపారు . అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే తనపై కొందరు నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని ఘాటుగా విమర్శించారు. బతుకమ్మ కానుకగా మహిళలకు శ్రీ శక్తి భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నానట్లు తెలిపారు .మంచిర్యాల పట్టణంలో శిథిలా వ్యవస్థలో ఉన్న బాలుర ఉన్నత పాటశాల , బాలికల ఉన్నత పాటశాలల భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మిస్తామని, ఈ జిల్లాకు త్వరలోనే నవోదయ హై స్కూల్ మంజూరు అవుతుందని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. హాజీపూర్ మండలంలోని ముల్కల వద్ద నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ హబ్ ద్వారా రెండు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు . వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించి మున్సిపాలిటీ ద్వారా త్రాగునీరు, సానిటేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నమని, ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరారు. తాను గత 20 రోజులుగా అనారోగ్యానికి గురి కావడం జరిగిందని, తాను ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి



ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకురాలకు, కార్యకర్తలకు , అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలన్నారు . ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లల్లో అవకతావ లపై విచారణ జరిపించాని, బీజేపీ నాయకుల నిరాహార దీక్ష...



**వాంకిడి,ఆగస్టు 25(ప్రజాజ్యోతి )**

ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు సోమవారం రోజు భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలాగతి సుచిత్ నిరాహార దీక్ష చేపట్టారు, ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవలపై విచారణ జరిపించే వరకు నిరాహార దీక్ష చేపడతామని ఆయన తెలియజేశారు, ఈ దీక్షకు మద్దతుగా బిజెపి మండల అధ్యక్షులు చీదర్ల నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు పెందుర్ మారుతీ, బీజేవైఎం మండల అధ్యక్షులు మందోకర్ విలాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు లోనా రే గణేష్,. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, కలెక్టర్ కు ధన్యవాదములు...

భవాని ఆలయ కమిటీ సభ్యులు., గ్రామస్తులు

**వాంకిడి,ఆగస్టు 25(ప్రజాజ్యోతి )**



వాంకిడి మండల కేంద్రం లోని సారండీ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం రోజు భవాని జాతర కు అన్ని విధాలుగా సాయసహకారాలు అందించిన, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ దొత్రే లకు సారండీ మాజీ సర్పంచ్ దుర్గం కమలాకర్ మరియు గ్రామస్తులు ధన్యవాదములు తెలియ జేశారు, జాతర సందర్బంగా రోడ్డు సౌకర్యం, నీటి వసతి, కొరకు నిధుల ను విడుదల చేయాలనీ, ఎమ్మెల్యే కోవా లక్ష్మి చరవాణి ద్వారా కలెక్టర్ కు చెప్పడం తో.. వెంటనే సానుకూలంగా స్పందించి న కలెక్టర్ జాతర కు అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు అదేశించారు, జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా జాతరను నిర్వహించుకున్నామని.. మాజీ సర్పంచ్, దుర్గం కమలాకర్, గ్రామస్తులు.. తెలిపారు,

## బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నాయకులు బిఆర్ఎస్ లో చేరిక

**జైపూర్ ఆగష్టు 25(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేముల తిరుపతి గౌడ్ తో పాటుగా వేలాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రైతు సమితి కోర్డినేటర్ సోదారి భాపు కాంగ్రెస్ %ఢ%బీజేపీ పార్టీకి చెందిన 10మంది పార్టీ నాయకులు మాజీ చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి పతంలో ముందుకు వెళుతుందని అని గ్రహించి బిఆర్ఎస్ పార్టీలో, కాంగ్రెస్, బిజెపి పార్టీల రాష్ట్ర, కేంద్ర పాలనతో పార్టీ అధినాయకత్వంతో విసుకు చెంది బిఆర్ఎస్ పార్టీ లో ఇతర పార్టీల నుండి నాయకులు చేరారు



# ఆశా లంటే ఆశలు చూపడమేనా!వర్కర్లు అంటే పనులు చేయించు కునడమేనా

ఆసిఫాబాద్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)

ఆశా లంటే ఆశలు చూపడమేనా!వర్కర్లు అంటే పనులు చేయించు కునడమేనా..ఆశాలు అంటే అలుసు ఎందుకు,వర్కర్లు అంటే సమస్యలు పరిష్కరించడంతో ఆలస్యం ఎందుకు..ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని,మహా ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ కి వినతిపత్రం సమర్పించారు. రాములు సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ... ఆశా వర్కర్లు పని చేయడం లేదని, పారితోషికాలు తగ్గించాలనే వ్యతిరేక విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. పారితోషికాలు తగ్గించకుండా యదావిధిగా మొత్తం గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలని తెలిపారు. కేంద్రం పెంచిన పారితోషికాల చెల్లింపు, ఫిక్సిడ్ వేతనం రూ.18,000, ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు.రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లు:తీరని సమస్యలు ఆశా వర్కర్లు అనేక సంవత్సరాల నుండి అనేక సమస్యలతో సతమతమౌతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం రూ.18,000,ఇతర డిమాండ్స్ పరిష్కారం, చేయాలని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైందిగా లేదని, 20 సం.రాల నుండి ఎన్హెచ్ఎం స్కీమ్లో భాగంగా ఆశాలు రాష్ట్రంలో పని చేస్తున్నారు. పారితోషికం ఉన్నవి, లేనివి అన్ని పనులు ఆశాలు చేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సబ్ సెంటర్ డ్యూటీలు, సర్వేలు తదితర అనేక పనులు చేస్తున్నారు. పని భారం అనేక రెట్లు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. ఇంత పనిచేస్తున్న ఆశాలను సరిగా పని చేయడం లేదని, పని తగ్గిందని, పారితోషికాలు తగ్గిస్తామని ప్రభుత్వం ఆలోచించడం అన్యాయం అన్నారు. ఈ విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి, పారితోషికాలు తగ్గించకుండా మొత్తం యదావిధిగా ప్రతినెల చివరి నాటికి అకౌంట్లో వేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఆశా పర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000, ఇతర సమస్యలు




పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన, కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని, గత ప్రభుత్వం ఆశా పర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశాము. సమస్యల పరిష్కారం కోసం కోతి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.అయినా పై సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఆశా వర్కర్లు ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశారు. నిరంతరం అనేక ఆందోళనా,పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశా వర్కర్లు గురవుతున్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి లేదా వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలి.

# కాపరి కూలి ఇచ్చాడు...ఆవులు మేపేందుకు భూమయ్య పోతే! ఎలుగుబంటి దాడి చేసి, గాయపరించింది

**దినసరి కూలి డబ్బులే భూమయ్యకు ఎలుగుబంటి దాడి కష్టాలు**

**ఆసిఫాబాద్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)**



ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గంభీరావుపేట్ కు చెందిన ఆవుల భూమయ్య(60) వ్యక్తిపై ఎదులపాడు అడవి ప్రాంతంలో ఎలుగుబంటి దాడి చేసి, తీవ్రంగా గాయపరిచింది. వివరాలు ఇలా... గంభీరావుపేట గ్రామపంచాయతీలో ఆవుల భూమయ్య వ్యవసాయ కూలీగా జీవనం కొనసాగిస్తున్నాడు. ఆవుల కాపరి వేరే ఊరు వెళ్లడంతో దినసరి కూలీ తీసుకొని ఆవులను మేపేందుకు. అడవికి వెళ్ళాడు. ఇంతలో అక్కడున్న పిల్లల ఎలుగుబంటి ఒక్కసారిగా భూమయ్యపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచింది. భూమయ్య అరుపులు విన్న సమీప పాటగూడ గిరిజనులు హుటహుటిన అడవికి వెళ్లి చూడగా తీవ్ర గాయాలపాలై, భూమయ్య రక్తపు మడుగులో పడి ఉండగా, గిరిజనులు వెంటనే తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తీసుకెళ్లారు. సంఘటన గురించి తెలుసుకున్న తిర్యాణి అటవి శాఖ అధికారి శ్రీనివాస్. హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని భూమయ్యను పరామర్శించి, సంఘటనకు సంబంధించిన వివరాలును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం భూమయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# బూటకపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కింది



**బోథ్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం బోథ్ మండల కేంద్రంలోని పట్టణ వీధుల గుండా భారీ ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయంలో బిజెపి శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య విధానాలను ఎండగడుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ బూటకపు హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోరే రవీందర్, మాజీ రైల్వే బోర్డు మెంబర్, జీవి రమణ, రాష్ట్ర స్థాయి, జిల్లా సీనియర్ నాయకులు, బూతు లెవల్ అధ్యక్షులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు అభిమానుల పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి కృపతో, వర్షాలు సహకారంతో ఈ ఏడాది జాతర అంగరంగ వైభవంగా ఘనంగా

**ఆసిఫాబాద్,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి )**

ప్రతి ఏటా బసవన్నలా పొలాల అమావాస్య పండుగ అయిన మరుసటి రోజు సరండి శివారులోని దైవాను గుట్టపై కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి, భవానీ మాత జాతర మహోత్సవం సంబరంగా,జోరుగా ప్రతి ఏటా లాగే ఈ ఏటా కూడా సాగింది.ప్రతి ఏటా రోడ్డు సౌకర్యం, ఇతర సౌకర్యాలు అంతా మాత్రాన ఉన్నప్పటికీ, వర్షాలు కురవడంతో భక్త జనులు, దుకాణాల వ్యాపారులు కాస్తా ఇబ్బందులు పడేవారు. ఈ ఏటా వర్షాలు సహకారాన్ని ఇచ్చాయని భక్త జనులు, స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామ శివారులోని ఆదివారం పొలాల అమావాస్య అయిన మరుసటి రోజు ప్రతి ఏటా కొనసాగే సరండిలోని దైవాను గుట్టపై కొలువు ధీరిన ఎల్లమ్మ తల్లి, భవాని మాత జాతర ఘనంగా జరిగిందని, పలువురు సంతోషాన్ని కలిగిస్తుంది. కలెక్టర్ వెంకటేష్ ఆదేశాల మేరకు రోడ్డు సౌకర్యం, నీటి వసతి, కొరకు తదితర సౌకర్యాలకై నిధులను విడుదల చేసి,స్పందించిన కలెక్టర్ జాతర మహోత్సవానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయాలని, అధికారులకు అదేశించారు.

# బిజెపి ఆధ్వర్యంలో పలు సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత

**రామకృష్ణాపూర్, ఆగస్టు 25(ప్రజాజ్యోతి):**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మందమర్రి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి టౌన్ ప్రెసిడెంట్ ఠాకూర్ ధన్ సింగ్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డీడీలు కట్టిన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ 20 వేల రూపాయల నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మార్వో ని కోరారు. మందమర్రి మండల పరిధిలో పామాయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసి ఇప్పటివరకు ప్రారంభోత్సవం చేయలేదని మంత్రి వెంకటస్వామి వెంటనే స్పందించి పామాయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం బిజెపి మండల అధ్యక్షులు సప్పిడి నరేష్ మాట్లాడుతూ 2009లో శంకుస్థాపన చేసి మూతపడిన లెదర్ పార్కును తిరిగి ప్రారంభించి పదివేల మందికి జీవనోపాధి కల్పించాలని ఇట్టి స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు వాణిజ్య వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవం కొనసాగిస్తున్నారని సింగరేణిలో అన్ని ఏరియాలో పట్టాలు మంజూరు చేసి కేవలం మందమర్రి మున్సిపాలిటీ మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు మంజూరు చేయలేదని అర్హులైన వారందరికీ పట్టాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి క్యాతనపల్లి అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్, బిజెపి మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్ధన్, సీనియర్ నాయకులు ఆర్మూర్ల పోశం, సంజీవరావు, దివి దీక్షితులు, మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డమోహన్, ప్రధాన కార్యదర్శిలు కళాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డం రాజేశ్వరరావు, గడ్డం సంపత్, వైద్య శ్రీనివాస్, కూన్సత్ సంతోష్ రామ్,, రామ్ కిషోర్, పిట్టల రమేష్, మేకల మల్లేష్, బద్రి సతీష్, లక్ష్మణ్, ఠాకూర్ సంతోష్ సింగ్, ఉర్సు నరసయ్య, మహిళా నాయకురాలు ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

